# 11th International Yoga Day 2025

వార్త

22 Jun 2025 - Page 5

## యోగాతో అద్భుతమైన ప్రయోజనాలు

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త:*



ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న విద్యార్థులకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని, యోగాతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఎన్ హెచ్ ఎ జెయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ కిరణ్ గోపాల్ వాస్కో పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. “ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం“ వారం రోజులపాటు యోగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్, డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపర్డెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ జె అరోరా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ పీ. వర్గీస్ మార్గదర్శకత్వంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ గోపాల్ వాస్కో మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక మానసిక ప్రయోజనాలతోపాటు ఐక్యత భావాన్ని పెంపొందించి స్థిరమైన జీవితాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ కమిటీ మోడల్ ఆఫీసర్ డాక్టర్ గవిన్ రావు ఎస్.కె, యోగా అదనపు నోడల్ ఆఫీసర్ డాక్టర్ వందన ఎస్, డీన్ రీసెర్చ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ON

● ఆదివారం 22 జూన్ 2025



బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్యుల యోగాసనాలు

ABN ఆంధ్రజ్యోతి



బీబీనగర్ ఎయిమ్స్‌లో యోగా చేస్తున్న విద్యార్థినులు

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# ఆరోగ్యానికి యోగా సాధన ఓ దివ్య ఔషధం



యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నా అధికారులు

**బీబీనగర్, జూన్ 21 (ఆంధ్రప్రభ):** ఆరోగ్యానికి యోగా సాధన ఓ దివ్య ఔషధం అని జాయింట్ సెక్రటరీ మిషన్ డైరెక్టర్ ఎడిబిఎం (ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్) కిరణ్ గోపాల్ వాస్క అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య జీవనం సాగించడానికి యోగాసనాలు నిత్యం ఆచరించాలన్నారు. మనిషి శారీరిక మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ జె అరోరా మరియు డిప్యూటీ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ బిపిన్ పి. వర్గీస్, డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ జె అరోరా, అసోసియేట్ డీన్ రీసెర్చ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.